01ATP30F_01ATP30F.qxd 30-08-2024 PM 10:46 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 31 ఆగష్టు 2024 పేజీలు : 04

# ఘనంగా పల్లె ఉమ వర్ధంతి వేడుకలు

**- నివాళులర్పించిన పలువురు ప్రముఖులు - భావోద్వేగానికి గురైన పల్లె రఘునాథరెడ్డి - భారీగా తరలివచ్చిన పలువురు ప్రముఖులు**





**అనంతపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త ప్రతినిధి**

మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సతీమణి పల్లె ఉమా ఆరవ వర్దంతి వేడుకలు శుక్రవారం అనంతపురం పట్టణంలోని పల్లెఉమా ఘాట్‌వద్ద ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి, వారి తనయుడు, శ్రీ బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ పల్లె కిషోర్, కోడలు, పుట్టపర్తి ఎంఎల్‌ఏ పల్లె సింధూరతోపాటు కుటుంబ సభ్యులు, రాజకీయ ప్రముఖులు, వేలాదిమంది పల్లెఉమాకు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పల్లెరఘునాథరెడ్డి భావేద్వేగంగా మాట్లాడు తూ.. పల్లె ఉమా నా జీవితానికి అండగా నిలిచిన వ్యక్తి. నా విజయాలకు మూల కారణం ఆమె ప్రేమ, ఆశీస్సులు, ఆమె లేకపోయినా, తన ఆలోచనలు, ఆశయాలు నాలో చిరస్థాయిగా ఉంటాయి. ఆమె విద్యారంగంలో చేసినసేవలను, పేద విద్యార్థు లకు అందించిన విద్య సహకారాన్ని ఎప్పటికీ మరచిపోలేను. ఆమె విధానం, విశ్వాసం, నా జీవితానికి మార్గదర్శకమయ్యా యి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన కన్నీరు పెట్టుకున్నారు. కార్యక్రమంలో హిందూపురం మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ గని, సీపీఎం నాయకులు జగదీష్, అనంతపురం మాజీ



మేయర్ మదమంచి స్వరూప, టిడిపి సీనియర్ నాయకులు గడ్డం సుబ్రహ్మణ్యం, శింగనమల త్రిసభ్య కమిటీ సభ్యులు కేశవరెడ్డి, జేఎన్‌టియు అనంతపురం వైఎస్ ఛాన్సలర్ ఆచార్య సుదర్శన్‌రావు, జేఎన్‌టియు రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణయ్య, ఎస్‌కెయూ రిజిస్ట్రార్ ఆచార్య రమేష్‌బాబు, ఏపిస్టేట్ కౌన్సిల్ ఉన్నత విద్యా మండలి మాజీ అధ్యక్షులు ఆచార్య హేమచంద్రరెడ్డి, ఇతర ప్రముఖులు ఈ సందర్భంగా పల్లె ఉమా ఘాట్ వద్దకు చేరుకుని, పల్లె ఉమా త్యాగాలకు నివాళులు అర్పించారు. ఇదే సందర్భంలో శ్రీబాలాజీ విద్యా సంస్థల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆసుపత్రులలో బ్రెడ్లు, పండ్లు పంపిణీ, అన్నదానం, రక్తదానం, వృద్ధాశ్రమాలకు నిత్యావసర సరుకుల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, పివికెకె ఐటి ప్రిన్సిపాల్, డా.బండి రమేష్‌బాబు, బాలాజీ ఎంబిఏ కళాశాల ప్రిన్సిపాళ్ల డా.సుబ్బారావు, డాక్టర్ మన్మదేశ్వరరెడ్డి, ఇతర విద్యా సంస్థప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## మొక్కలు నాటే కార్యక్రమంలో అనంతపురం జిల్లా

# రాష్టానికే రోల్ మోడల్‌గా నిలుస్తుంది

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**



ప్రతిజ్ఞ చేస్తున్న జిల్లా కలెక్టర్

**బుక్కరాయసముద్రం ఆగస్టు 30 ప్రభాతవార్త**

మొక్కలు నాటే కార్యక్రమంలో అనంతపురం జిల్లా రాష్టానికే రోల్ మోడల్ నిలుస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. శుక్రవారం అటవీశాఖ ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రం మండల పరిదిలోని జంతులూరు సమీపం లో ఉన్న సెంట్రల్ యూనివర్సిటీ ఆవరణంలో వన మహోత్సవం 2024 కార్యక్రమం నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి వారితోపాటు జిల్లా ఎస్పీ జగదీష్,కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు,డిఎఫ్ఓ వినీత్‌కుమార్,అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న,వైస్ ఛాన్సర్ సెంట్రల్ యూనివర్సిటీ ఎస్ఏ కోరి,ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మూంచుఫెరర్, జిల్లా అదికారులు మొక్కలు నాటారు.ఈ సందర్బంగ జిల్లా కలెక్టర్ మాట్లడుతూ ఈ రోజు సెంట్రల్ యూనివర్శిటీలో వన మహోత్సవం కార్యక్రమాన్ని వ్యూహాత్మక శాస్త్రీయ పద్దతిలో వెళ్ళామని కార్పొరేషన్లు,మున్సిపాలిటీలలో చెట్ల పెంపకం చేయించామని గ్రామీణ ప్రాంతంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద మొక్కల పెంపకం చేశామన్నారు.రాష్ట్రం లోనే అవెన్యూ ప్లాంటేషన్ అతి ఎక్కువ అనంతపురం జిల్లాలో చేపట్టడం జరిగిందని 113 కిలో మీటర్ల పొడవున అవెన్యూ ప్లాంటేషన్ చేశామని అలాగే బ్లాక్ ప్లాంటేషన్ 80 హెక్టార్లలో పూర్తి యిందన్నారు.94 ఇన్స్టిట్యూషన్స్ లో ప్లాంటేషన్ చేపట్టామని ప్రతిచోటా 100 కింద ఎక్కువ మొక్కలు నాటడం జరిగిందన్నా రు. జిల్లాలోని ప్రతి కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటాలన్నారు. మొక్కలు నాటేకార్యక్రమంలో ఎన్జీవోలు కూడ కృషిచేస్తా మన్నారు.ఆర్డిటీ గురించి మనం ఎంత చెప్పుకున్న తక్కువేనన్నారు.అనంతరం కళాణ్యదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లడుతూ వన మహోత్సవ



సమావేశానికి హాజరైయినా అదికారులు

నిర్వహించామన్నారు.జిల్లాలో వర్షాలు జూన్ మాసంలో బాగావచ్చాయని జూలై నెలలో ఇబ్బందికరంగా ఉన్నాయని మళ్లీ ఈ నెలలో వర్షం వచ్చిందని జిల్లాలో రైన్‌ఫాల్ స్టేటస్ ఐదు నుండి పది సంవత్సరాలు యూవరేజ్‌గా తీసుకుంటామని ప్రస్తుతానికి వర్షపాతం నమోదు సాధారణ స్థాయిలో ఉందన్నారు.వర్షాలు అదికంగా కురవడం వల్ల పంట నష్టం జరిగినచోట వ్యవసాయ,ఉద్యానశాఖల తరుపున నివేదికలు తయారుచేసి ప్రభుత్వనికి పంపామన్నారు. రైతుకు పరిహారం,ఇన్సూరెన్స్ ఇప్పించడం జరుగుతుం దన్నారు.ఈ సీజన్లోనే ప్లాంటేషన్ చేపట్టాలని జిల్లాలో కార్యక్ర మంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నా రు.సెంట్రలన యూనివర్సిటీ రాష్టనికి ఎంతో ముఖ్యమై నదని 2016,17లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సెంట్రల్ యూనివర్సిటీ కోసం భూసేకరణ చేయడం జరిగిందన్నారు.ఇక్కడ చెట్ల పెంపకం చేపట్టడంతో పచ్చదనం వెల్లి విరుస్తుందన్నారు.కళ్యాణదుర్గం ప్రాంతంలో కూడ వనమహోత్సవం పేరుతో జిల్లా కలెక్టర్ డీఎఫ్ఓ అటవీ ప్రాంతంలో పార్కులాగా నిర్మిస్తామన్నారు.ఈ సందర్బంగా మొక్కల పెంపకం అందరూ బాధ్యతగా చేపట్టాలని ప్రతిజ్ఞ చేయించారు.

# హైవేలో రెడ్‌క్రాస్ సొసైటీకి భూమి కేటాయింపు

**- పాలసముద్రం వద్ద స్థలాన్ని పరిశీలించిన మంత్రి సవితమ్మ, కలెక్టర్ చేతన్**

**గోరంట్ల, ఆగస్టు 30 ప్రభాతవార్త**

బెంగుళూరు - హైదరాబాద్ జాతీయ రహదారిలో గోరంట్ల మండలంలోని పాలసముద్రం క్రాస్ వద్ద జాతీయ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ఆసుపత్రి నిర్మాణం చేపట్టడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి గ్రీన్ సిగ్నల్ రావడంతో స్థల పరిశీలన చేశారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పాలసముద్రం జాతీయ రహదారికి ఆనుకుని వున్న పాలసముద్రం గ్రామం పొలంలో సర్వేనెంబర్ 130-3లో 4.52 ఎకరాల భూమిని జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ ఆసుపత్రి నిర్మాణం కోసం మంత్రి ఎస్.సవితమ్మ, సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్, జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్‌లు పరిశీలించారు. అలాగే గోరంట్ల మండల ఇన్‌చార్జ్ తహశీల్దార్ రెడ్డిశేఖర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సోమశేఖర్‌రెడ్డిలు భూమికి సంబంధించిన వివరాలు తెలియచేశారు. ఈ సందర్భంగా చైర్మన్ జిఎం శేఖర్ మాట్లాడుతూ కోరిన వెంటనే మాకు ఎంత గానో సహకరించి ప్రజలకు ఉపయోగపడే ఇటువంటి సంస్థకు మా సహాయ సహకారాలు వుంటాయని హామీ ఇచ్చి సంస్థకు స్థలం కేటాయించడం పట్ల మంత్రి, కలెక్టర్, రెవెన్యూ సిబ్బందికి ఆయన రెడ్ క్రాస్ సంస్థ తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బొట్టు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

స్థల పరిశీలనలో పాల్గొన్న మంత్రి ➤ సవితమ్మ, కలెక్టర్ చేతన్



# అందరి సహకారంతోనే జేఎన్‌టియుఏ అభివృద్ధి

**- జేఎన్‌టియుఏ విసి సుదర్శన్‌నావు**

**- ఘనంగా జేఎన్‌టియుఏ ఆవిర్భావ వేడుకలు**

**- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**



సమావేశంలో మాట్లాడుతున్న జేఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు



విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

**అనంతపురం సిటీ, ఆగస్టు 30 ప్రభాతవార్త**

జేఎన్‌టియుఏ అభివృద్ధిలో అధ్యాపకులు, విద్యార్థులతోపాటు అందరి సహకారంతోనే సాధ్యమవుతోందని జేఎన్‌టియుఏ ఇన్‌చార్జ్ విసి సుదర్శన్‌రావు కొనియాడారు. జేఎన్‌టియుఏ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో శుక్రవారం ఆడిటోరియంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముక్య అతిథిగా ఇన్‌చార్జ్ విసి సుదర్శన్‌రావు, విశిష్ట అతిథులుగా రిజిస్ట్రార్ కృష్ణయ్య, విసి ఓఎస్‌డి దేవన్నలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇన్‌చార్జ్ విసి సుదర్శన్‌రావు మాట్లాడుతూ.. యూనివర్సిటీ అంచెలంచెలుగా



బహుమతులు అందజేస్తున్న సుదర్శన్‌రావు

ఎదుగుతోందని, రాబోవు కాలంలో ఉన్నత శిఖరాలు అధిరోహించేలా ప్రతి విద్యార్థి భాగస్వామ ంయ అవసరం అన్నారు. యూనివర్సిటీ అభివృద్ధిలో బోధన, బోధనేతర సిబ్బంది తోడ్పాటు చాలా ముఖ్యమని సూచించారు. రిజిస్ట్రార్ క ృష్ణయ్య మాట్లాడుతూ.. యూనివర్సిటీ ఆవిర్భవించిన తర్వాత నిర్మాణ అభివృద్ధి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి, విద్యాభివృద్ధి ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం యూనివర్సిటీ చేపట్టిన అభివృద్ధి వివరిస్తూ విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు పొందారన్నారు. యూనివర్సిటీ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని వారం రోజులపాటు నిర్వహించిన వర్క్‌షాపులు, గెస్ట్ లెక్చరర్లు, క్రీడలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పలు విభాగాల హెచ్‌ఓడిలు, అధ్యాపకులతోపాటు విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థిని సాంస్కృతిక నృత్యం

# మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్‌గా బిఎస్ కృష్ణారెడ్డి

**- ఫలించని వైసిపి ఎత్తుగడ - పంతం నెగ్గించుకున్న టిడిపి**



ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంతో బిఎస్ కృష్ణారెడ్డి (ఫైల్‌ఫోటో)

**గుంతకల్లు, ఆగస్టు 30 ప్రభాతవార్త**

మున్సిపల్ స్టాండింగ్ కౌన్సెల్ మెంబర్‌గా టిడిపి బలపరిచిన న్యాయవాది బిఎస్ కృష్ణారెడ్డి ఎన్నికైనట్లు మున్సిపల్ కార్యాలయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ నెల 28న జరిగిన మున్సిపల్ సాధారణ కౌన్సిల్‌లో ఈ విషయంపై రభస జరిగి వాయిదా పడిన విషయం తెలిసిందే. టిడిపి నాయకులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. మెజార్టీ సభ్యులు తమవైపు వున్నా నెగ్గించుకోలేకపోయామేనన్న అసహనాన్ని కమిషనర్ వెంకటరమణయ్య, చైర్‌పర్సన్ ఎన్.భవానిపై వ్యక్తం చేసి వెళ్లిపోయారు. ఇదిలా వుండగా కౌన్సిల్‌లో అజెండాలోని అంశాలన్నింటికి సభ్యులు ఆమోదం తెలిపారు. దీన్నే ఆసరాగా తీసుకున్న ప్రజాప్రతినిధులు మెజార్టీ సభ్యులు మావైపు వున్నారని కౌన్సెల్ ఎన్నికకు ఎందుకు ఆమోదం తెలపలేదని చైర్‌పర్సన్‌పై ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. దీంతో ఆమె గత్యంతరం లేక కౌన్సెల్ మెంబర్‌గా కృష్ణారెడ్డిని ఆమోదించి మినిట్స్ బుక్‌లో విషయాన్ని పొందుపరిచి సంతకం చేసినట్లు సమాచారం. ఎట్టకేలకు టిడిపి నాయకులు పంతం నెగ్గించుకోగా వైసిపి ఎత్తుగడ ఫలించలేదు.

# నీరు-చెట్టు పెండింగ్ బిల్లుల చెల్లింపులకు ప్రాధాన్యతనివ్వండి

**-రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్**

**-నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి అధికారులతో సమీక్షా సమావేశం**



సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

**ఉరవకొండ, ఆగస్టు 30 ప్రభాతవార్త**

రాష్ట్రంలో నీరు-చెట్టు కార్యక్రమం కింద జరిగిన పనులకు సంబంధించి పెండింగ్ బిల్లుల చెల్లింపులకు ప్రాధాన్యతనివ్వాల ని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి 3వ విడత సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్, చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లుతో సదీర్ఘంగా చర్చించారు. నీరు చెట్టు చెల్లింపులకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు.

# గవర్నర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన కదిరి ఎమ్మెల్యే కందికుంట



**కదిరి, ఆగస్టు 30 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌ని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అమరావతిలోని రాజ్‌భవన్లఓ గవర్నర్‌కు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పూల బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు.

గవర్నర్‌కు పూల బొకేను అందజేస్తున్న ఎమ్మెల్యే ← కందికుంట వెంకట ప్రసాద్



02ATP27_02ATP27.qxd 30-08-2024 PM 10:45 Page 1



## నేషనల్ హైవే పనులపై సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ వినోద్‌కుమార్



రోడ్డుపనులను పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

**కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 30 ప్రభాతవార్త**

హమ్ ప్రాజెక్టులో భాగంగా నేషనల్ హైవే 544డి ప్యాకేజ్ పనులు వేగంగా నాణ్యతతో జరుగుతుండడం పట్ల అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుతో కలిసి పనులు పరిశీలించారు. తక్కువ సమయంలో 40 శాతంపైగా పనులు చేయడం పట్ల అక్కడ సిబ్బందిని అభినందించారు. నాణ్యతగా వేగంగా పనులు చేస్తున్నారని కితాబు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కి గుత్తేదారులు ఎస్‌ఆర్‌సి ఇన్‌ఫ్రాడెవలపర్స్ కోఆర్డినేటర్ దేవినేని అవినాష్ అక్కడి పనుల గురించి వివరించారు.

## అక్రమంగా ఇసుక తరలింపు.. అడ్డుకున్న గ్రామస్తులు

**కంబదూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త**



అక్రమంగా ఇసుకను తరలిస్తున్న దృశ్యం

అక్రమంగా సంపాదనే ధ్యేయంగా కొంత మంది అక్రమార్కులు అడ్డదారుల్లో కర్ణాటక రాష్ట్రాలకు ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కంబదూరు మండలం



ఇసుక ట్రాక్టర్‌ను అడ్డుకుంటున్న గ్రామస్తులు

చెన్నంపల్లి గ్రామంలో ఇసుక రీచ్ నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు వాహనాలను గ్రామస్తులు శుక్రవారం అడ్డుకున్నారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా కొంత మంది వ్యక్తులు చాలా రోజుల నుంచి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. ఈ క్రమంలో ఇసుక తరలింపును అడ్డుకోవడంతో గ్రామస్తులకు, ఇసుక ఆక్రమ దారులకు మధ్య తీవ్ర స్థాయిలో వాగ్దానం చోటు చేసుకుంది. తమ గ్రామంలోని ప్రకృతి సంపదను ఆక్రమ దారుల్లో తరలించకుండా ఆపాలని పలు మార్లు పోలీసులు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ మరి ఏ మాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇదే విషయమై తహశీల్దార్‌ను విచారణ అడగగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అయితే ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు, మరి పోలీసులు అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసి ప్రకృతి సంపదను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆ ప్రభుత్వ కార్యాలయంలో నిధులున్నా నీటి కరువు

**కంబదూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త**



మండల పరిషత్ కార్యాలయం

ఎక్కడైనా గ్రామాలలో నీటి కొరత ఏర్పడితే ప్రభుత్వ అధికారులకు చెప్పుకుంటారు.. మరి ప్రభుత్వ కార్యాలయంలోనే నీటి సౌకర్యం లేకపోతే ఎవరికి చెప్పుకుంటారు. గ్రామీణ అభివృద్ధి కోసం ఆ మండల ప్రభుత్వ కార్యాలయం నుంచి కోట్ల రూపాయల నిధులు అధికారులు చేతుల మీదుగా విడుదలవుతూ ఉన్నప్పటికీ నీటి సత్కారం లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. వివరాల్లోకి వెళితే.. కంబదూరులోనిమండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నెలరోజుల నుంచి నీటి ఎద్దడి నెలకొన్నట్లు పలువురు అధికారులు చెప్పకనే చెబుతున్నారు. దీంతో కార్యాలయంలోని మరుగుదొడ్లలో నీటి సౌకర్యం నిలిచిపోవడంతో ఉద్యోగులు మరుగుదొడ్లను కూడా ఉపయోగించుకోలేని పరిస్థితి ఏర్పడింది. అయితే ఈ కార్యాలయంలో చాలా మంది మహిళా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నప్పటికీ మరుగుదొడ్లలో నీటి సౌకర్యం లేకపోవడం కారణంగా బయట నుంచి బిందెలలో నీటిని తెప్పించుకోవడం గమనార్హం. కార్యాలయానికి వచ్చే ప్రజలు కూడా నీటి ఎద్దడిని గుర్తించి మీడియాకు తెలిపారు. మోటారుకు సంబంధించిన స్టార్టర్ బాక్స్ పని చేయకపోవడంతో మండల పరిషత్ కార్యాలయంలో నీటి సరఫరా నిలిచిపోయినట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని కార్యాలయంలో నీటి సరఫరాను పునరుద్ధరింప చేయాలని పలువురు కోరుతునా న్నరు.

## మహిమాన్వితుడు బోరంపల్లి ఆంజినేయస్వామి...

**కళ్యాణదుర్గం రూరల్, ఆగస్టు 30 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని బోరంపల్లి గ్రామంలో వెలసిన శ్రీ ఆంజినేయస్వామి భకుల్తు కొర్కెలు తీర్చే దేవుడుగా విశేష పూజలు అందుకుంటూ విరాజిల్లుతున్నారు. శ్రావణమాసంలో ఆంధ్ర, కర్ణాటక ప్రాంతల నుండి మొక్కుబడులు తీర్చుకునేందుకు భక్తులు విశేషంగా హాజరవుతూ ఉంటారన్నారు. సాధారణంగా ప్రతి శనివారం శ్రీ ఆంజినేయస్వామి తమలపాకుల పూలమాలతో ధూప, దీప, పంచామృత, నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే శ్రావణ మాసంలో ప్రత్యేకమైన పూజ కార్యక్రమాలతో భక్తులు విశేష పూజలు నిర్వహిస్తూ మొక్కుబడులు చెల్లించి పూజలు చేస్తూ ఉంటారు. బోరంపల్లి గ్రామంలో వెలసిన శ్రీ ఆంజినేయస్వామి కొర్కెలు తీర్చే దేవుడుగా పెరుగాంచడంతో వివిధ విఐ ప్రాంతాల నుండి వచ్చే భక్తులు శ్రీ ఆంజినేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు చెల్లిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో మహిమాన్వితుడైన శ్రీ ఆంజినేయస్వామి దేవాలయం వద్ద అన్నదాన ఇతర శుభకార్యములకు సంబంధించి ప్రత్యేక ఏర్పాటు చేసుకోవడానికి ఆలయ కమిటి వారు అన్ని సౌకార్యలు కల్పించారు.

## నేడు బోరంపల్లిలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం రూరల్, ఆగస్టు 30 ప్రభాతవార్త:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం బోరంపల్లి గ్రామంలలో ఎమ్మెల్యే సెప్టెంబర్ ఒకటవతేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే ఈ నెల 31వ తేదీన పెన్షన్ పంపిణీ చేయాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడంతో శనివారం పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే సురేంద్రబాబు పాల్గొని అర్హులైన పేదలకు పెన్షన్ పంపిణీ చేయనున్నారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

## బిజెపి సభ్యత్వ నమోదు

**హిందూపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త**



కార్యక్రమంలో మాట్లాడుతున్న శేఖర్

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పార్టీ జిల్లా అధ్యక్షులు శేఖర్, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కరణం నగేష్, రమణమూర్తి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరిగేలా చూడాలి

**హిందూపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న సిఐ

హిందూపురంలో వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని హిందూపురం ఒకటవ పట్టణ సిఐ రాజగోపాల్ నాయుడు అన్నారు. శుక్రవారం పట్టణంలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో వివిధ శాఖల అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకచవితి, నిమజ్జనం రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ డిఇ భూపతి, మున్సిపల్, ఆర్అండ్‌బి, అగ్నిమాపక, పోలీసు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల చదువుకు ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందచేస్తున్న రామానందన్

**హిందూపురం టౌన్, ఆగస్టు 30 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణంలోని టీచర్స్ కాలనీలో నివాసం వుంటున్న శాంతి అనే మహిళకు తన ఇద్దరు పిల్లల చదువు కోసం లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రామానందన్ శుక్రవారం 15 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందచేశారు. విద్యార్థుల చదువుకు ఇబ్బంది పడుతున్నారన్న విషయం తెలుసుకున్న చైర్మన్ రామానందన్ ఈ ఆర్థిక సాయం అందచేశారు.

## మొక్కలు నాటిన డిఎస్‌పి

**హిందూపురం టౌన్, ఆగస్టు 30 ప్రభాతవార్త**



మొక్క నాటుతున్న డిఎస్‌పి మహేష్

హిందూపురం ప్రెస్‌క్లబ్ ఆవరణలో శుక్రవారం హిందూపురం డిఎస్‌పి మహేష్ మొక్కలు నాటారు. హిందూపురం ప్రెస్‌క్లబ్ కమిటీ ఆహ్వానం మేరకు డిఎస్‌పి ప్రెస్‌క్లబ్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా డిఎస్‌పిని హిందూపురం పాత్రికేయులు ఘనంగా సన్మానించారు. హిందూపురంలో ఎలాంటి మీడియా సంస్థల్లో పనిచేయకపోయినా కొందరు ద్విచక్రవాహనాలకు ప్రెస్ స్టిక్కర్ అంటించుకుని చలామణి అవుతున్న విషయం పాత్రికేయులు డిఎస్‌పి దృష్టికి తీసుకెళ్లగా అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని డిఎస్‌పి తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ప్రెస్‌క్లబ్ కమిటీ పాత్రికేయులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**హిందూపురం టౌన్, ఆగస్టు 30 ప్రభాతవార్త**



ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

ఆర్టీసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం ఏపి పిటిడి నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు రాజారెడ్డి, తదితరుల ఆధ్వర్యంలో హిందూపురం ఆర్టీసి డిపో గేటు ఎదురుగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్టీసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## అధైర్య పడకండి అండగా నేనుంటా....

### వైయస్‌ఆర్‌సిపి కార్యకర్తలకు మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్ భరోసా...

**పెనుకొండ, ఆగస్టు 30 ప్రభాతవార్త:**



రాంపురం గ్రామంలో వైఎస్‌ఆర్‌సిపి కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీమంత్రి ఉషశ్రీ చరణ్

గత అసెంబ్లీ ఎన్నికలలో వైయసఆర్‌సిపి పార్టీ పరాజయం పొందడంతో వైయస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు అధైర్య పడనవసరం లేదని మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ భరోసా ఇచ్చారు. శుక్రవారం నియోజకవర్గంలోని పెనుకొండ మండల పరిధిలో రాంపురం, మరవపల్లి, శెట్టిపల్లి గ్రామాలలో ఆమె పర్యటించి కార్యకర్తల సమావేశంలోపాల్గొనిమాట్లాడారు. కార్యకర్తలపై ఎలాంటి దౌర్జన్యా లు జరగకుండా తాను అండగా ఉంటానన్నారు. తెలుగుదేశం వర్గీయులు దౌర్జన్యాలకు పాల్పడితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. వైయస్‌ఆర్‌సిపి పార్టీ చేపట్టే కార్యక్రమాలలో కార్యకర్తలు ధైర్యంగా పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట వైయస్‌ఆర్‌సిపి నాయకులు పుప్పం సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## కమీషనర్, ఎస్ఐ బదిలీ

**గుత్తి, ఆగస్టు 30 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలో విధులు నిర్వహిస్తున్న పలువురు అధికారులు శుక్రవారం బదిలీ అయ్యారు. స్థానిక మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులును పెనుకొండకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో కడప జిల్లా మైదుకూరు మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియాను స్థానికంగా నియమించారు. అదేవిధంగా అర్బన్ సర్కిల్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న నబీరసూల్‌ను బొమ్మనహాల్‌కు బదిలీ చేశారు. ఇప్పటికే ఆయన రిలీవ్ కాగా ఆయన స్థానంలో ఎవరిని నియమించలేదు.

## మహాలక్ష్మి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతం...

**డి.హీరేహాళ్, ఆగస్టు 30 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఓబుళాపురం గ్రామ సమీపంలో వెలసిన మహాలక్ష్మి అన్నదాన ఆశ్రమం నందు శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ఆశ్రమాధిపతులు రఘుస్వామి ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేషంగా సహస్రనామ పుష్పార్చన, మహామంగళహారతి తదితర పూజా కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని మహిళలచే రఘుస్వామి చేయించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఆసుపత్రిలో గర్భవతులకు భోజనవసతి

**గుత్తి, ఆగస్టు 30 ప్రభాతవార్త**



ఆసుపత్రిలో భోజనం అందిస్తున్న దృశ్యం

గుత్తి ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాతృమూర్తి శారద, సోదరుడు నారాయణ స్వామి సతీమణి త్రివేణిల జ్ఞాపకార్థం గర్భవతులకు గుత్తి టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ భోజనం అందచేశారు. దూర ప్రాంతాల నుండి వైద్యసేవల కోసం వచ్చిన గర్భవతులకు తమవంతు చేయూతగా పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. దాదాపు 250 మంది భోజనవసతిని కల్పించారు. ఈ కార్యక్రమం ప్రతి వారం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంకె చౌదరి, కోనంకి కృష్ణ, న్యాయవాది శివశంకర్, నగదాని సత్య, ఎంపి బాష, బషీర్, సుంకన్నయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో సఖ్యతగా మెలగాలి



అధికారులు మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, ఆగస్టు 30 ప్రభాతవార్త**

నేటి సమాజంలో ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తూనే విద్యార్థులతో సఖ్యతగా మెలిగి వారి భవిష్యత్తుకు చేయూతనందించాలని సిడిపిఒ ఢిల్లీశ్వరి, ఎంఇఒ రవినాయక్‌లు సూచించారు. స్థానిక ఓ విద్యాసంస్థలో ఓ టీచర్ విద్యార్థిని కొట్టిందన్న అంశంపై ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్ ఫిర్యాదు చేయడంతో శుక్రవారం వారు ఆ పాఠశాలను పరిశీలించారు. విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. అన్ని పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధన, నవీన్, శివ, జిలాన్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పరిటాల జయంతి వేడుకలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న తెదెపా హిందూపురం పార్లమెంటు అధికార ప్రతినిధి శశాంక్

**ఆత్మకూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త**

మండలంలో పి.సిద్దరాంపురం గ్రామంలో పరిటాల అభిమానులు శనివారం పరిటాల రవి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిద్దరాంపురం గ్రామ కూడలిలో ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసి ఆయన చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 100 కేజీల కేకును కట్‌చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.గ్రామంలోని తెదేపా నాయకులు కార్యకర్తలు, పరిటాల అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెదెపా హిందూపురం పార్లమెంటు అధికార ప్రతినిధి శశాంక్ మాట్లాడుతూ.. పేదల గుండెల్లో గూడు కట్టుకున్న మహానీయుడు పరిటాల రవీంద్ర అని ఆయన పేద ప్రజలకు చేసినసేవలను కొనియాడారు. పరిటాల రవీంద్ర ఆశయాలను ఆయన తనయుడు పరిటాల శ్రీరామ్ ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇడిముడి శ్రీనివాసులు, మాదాల వన్నూరప్ప, కొమలపాటి బాబునాయుడు, సురేష్, కొమలపాటి రమేష్ , నాప నరసింహులు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చార్టెడ్ అకౌంటెన్సీ పై అవగాహన సదస్సు....




సమూవేశంలో మాట్లాడుతున్న అధ్యాపకులు

**రాయదుర్గం రూరల్, ఆగస్టు 30 ప్రభాతవార్త:**

స్థానిక కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శ్రాస్త విభాగం ఆధ్వర్యంలో ఐసిఏఐఅనంతపురంశాఖ వారి సహకారంతో చార్టెడ్ అకౌంటెన్సీ పై భవిష్యత్తు అవగాహన సదస్సును వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేటిఎస్‌కళాశాలప్రిన్సిపల్ ఆర్.రఘురామామూర్తి అధ్యక్షత వహించారు. ఈ అవగాహన సదస్సులో ప్రధాన వక్తగా ఐసిఏఐ అనంతపురం శాఖ ఛైర్మెన్ సిఏ మేడ నాగరాజు ప్రసంగిస్తూ చార్టెడ్ అకౌంటెన్సీ కోర్సు వాణిజ్య శాస్త్రంలో అత్యున్నతమైందని, భవిష్యత్తులో ఈ కోర్సు ద్వారా ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. ఈ సదస్సు సమన్వయకర్త సిఏ విరుపాక్షి రెడ్డి మాట్లాడుతూ చార్టెడ్ అకౌంటెంట్ సంతకం ప్రధాన మంనరతి సంతకం కన్నా విలువైనదని, ఒక చార్టెడ్ అకౌంటెంట్ తాను ఉద్యోగం పొందడంతో పాటు మరికొంతమందికి ఉపాధి అవకాశాలు కల్పించవచ్చునని తెలియజేశారు. ఈ సమావేశానికి సంస్థ ప్రతినిధులు సి.షమీబ్ అహ్మద్‌బాష, కళాశాల వైస్ ప్రిన్సిపల్, గణిత శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎస్.శ్రీనివాసులు, మైక్రోబయాలజీ అధ్యాపకులు జె.కిరణ్, కామర్స్ అధ్యాపకులు ఎం. పాండురంగ, ఈ.వినోద్‌కుమార్, సి.హరికుమార్, ఎస్.లీలావతి, ఏ.రాధాకృష్ణ, కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**రాయదుర్గం, ఆగస్టు 30 ప్రభాతవార్త:**

నేడు ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు రాయదుర్గం మరియు గుమ్మఘట్ట మండలాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ బాలచంద్ర శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని 74ఉడేగోళం సబ్‌స్టేషన్‌లో మెయింటెనెన్స్ కారణంగా రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. కావున ఈ విషయాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## బిటిపి లేఅవుట్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరిన కాలనీ వాసులు



ఎమ్మెల్యే వద్ద సమస్యలను విన్నవిస్తున్న బిటిపి లేఅవుట్ ప్రజలు...

**రాయదుర్గం, ఆగస్టు 30 ప్రభాతవార్త:**

పట్టణ సమీపంలోని బిటిపి లేఅవుట్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆ కాలనీ వాసులు స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులను కోరారు. శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బిటిపి లేఅవుట్‌లో మొక్కలు నాటడానికి వచ్చిన ఎమ్మెల్యే వద్ద వారు తమ గోడును విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ ఏర్పడి నప్పటినుండి మాకాలనీలో వీధి లైట్లు లేవని, నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. రాత్రి పూట బయటికి రావాలంటేనే భయం వేస్తోందని, ఎక్కడ విష పురుగులు, జంతువులు వస్తాయో అన్న భయం కలుగుతోందన్నారు. కాలనీలో సరైన రోడ్లు లేవని తదితర సమస్యలను ఎమ్మెల్యే ముందు ఏకరువు పెట్టారు. వారి సమస్యలను విన్న ఎమ్మెల్యే స్పదింసూనత మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డికి వెంటనే ఈ కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కమీషనర్ మాట్లాడుతూ రెండు, మూడు రోజుల్లో ఈ సమస్యలను పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచిన్న నాగుల ప్రత్యేక పూజ అన్నదానంలో పాల్గొనండి...

**కణేకల్లు, ఆగస్టు 30 ప్రభాతవార్త:**



ప్రత్యేక అలంకరణలో ఉన్న నాగదేవులు..

శ్రావణమాసం ఆఖరి శనివారం సందర్భంగా నేడు కణేకల్లులోని ఉరవకొండలో ఉన్న శ్రీ చిన్న నాగుల కట్ట దగ్గర ప్రతి చిన్న నాగులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించచి తీర్థప్రసాదాలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉరవకొండ రోడ్డు యూత్ తెలిపారు. కావున కణేకల్లు మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలను తీసుకోవాలని తెలిపారు. ఉదయం 10గంటలకు పూజా కార్యక్రమం ప్రారంభం అవుతుందని అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామన్నారు. మధ్యాహ్నం 12గంటలకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## నూతన ఎస్సైగా నాగమధు...



బాధ్యతలు చేపడుతున్న ఎస్సై నాగమధు

**కణేకల్లు, ఆగస్టు 30 ప్రభాతవార్త:**

మండలానికి నూతన సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా శుక్రవారం వై.నాగమధు బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై నాగమధు మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మండలంలో చట్ట వ్యతిరేక పనులు చేసే వారిపై ఉక్కు పాదం మోపుతామన్నారు. నాగమధూ ఎస్సైగా గతంలో కళ్యాణదుర్గం, బొమ్మనహాళ్‌లో పనిచేశారు. అనంతపురం నుండి కణేకల్లు స్టేషన్‌కి బదిలీ అయ్యారు. నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన నాగమధునీ పలువురు సన్మానించారు.

## సినీరంగంలో బాలయ్య 50 వసంతాల జైత్రయాత్ర -టిడిపి శ్రేణుల సంబరాలు



కేక్ కట్ చేస్తున్న శ్రీనివాసరావు

**హిందూపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త**

స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తెలుగు సినీరంగంలో ప్రవేశించి 50 వసంతాలు పూర్తయిన సందర్భంగా టిడిపి శ్రేణులు శుక్రవారం సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కేకును బాలయ్య రాజకీయ కార్యదర్శి శ్రీనివాసరావు కట్ చేశారు. తదుపరి ఒకరికొకరు కేక్ తినిపించుకుని జై బాలయ్య అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగు సినీరంగంలో 50 ఏళ్లుగా నటిస్తూ జైత్రయాత్రను కొనసాగిస్తున్న ఏకైక హీరో బాలయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డిఇ రమేష్, మండల కన్వీనర్ అశ్వర్థరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బేవనహళ్లి ఆనంద్, భాస్కర్, నాగరాజు, రామాంజినమ్మ, పరిమళ, అమర్నాథ్, దేశాయ్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**అమరాపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త**

మండలంలోని కాచికుంట గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుని మూల విగ్రహానికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాయంత్రం ప్రత్యేకంగా పూలతో అలంకరణ చేసిన ట్రాక్టర్‌లో స్వామివారి చిత్రపటాన్ని వుంచి గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాల నడుమ ఊరేగింపు నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి మహిళలు అత్యధిక సంఖ్యలో విచ్చేసి విశేష పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణయాదవ సంఘం సభ్యులు విశ్వనాథ్, రఘు, రామకృష్ణ, అజ్జన్న, రాజు, నిజలింగప్ప, నాగభూషణ్, శివ, అవినప్ప, నగేష్, రజనీ, రమేష్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## 1న శ్రీకృష్ణాష్టమి వేడుకలకు తరలిరండి

**అమరాపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త**



మండల యాదవ సంఘం అధ్యక్షులు

మడకశిర పట్టణంలోని యాదవ కళ్యాణమండపంలో సెప్టెంబర్ 1న నిర్వహించనున్న శ్రీకృష్ణాష్టమి వేడుకలకు అమరాపురం మండల యాదవ కులస్తులు, భక్తులు పెద్దఎత్తున తరలిరావాలని అమరాపురం మండల యాదవ సంఘం అధ్యక్షులు మంజునాథ్ యాదవ్, మాజీ జెడ్‌పిటిసి కె.నరసింహమూర్తి, వెలుగు దేవరాజు, కెంకెర శేషు, టీచర్ గుమ్మన్న, సర్పంచు చిత్తన్న, తదితరులు పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో 10వ తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు పురస్కారాలు అందచేయడం జరుగుతుందన్నారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి, సిడబ్ల్యుసి సభ్యుడు రఘువీరారెడ్డి, హిందూపురం ఎంపి బికె పార్థసారధి, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్, జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు లక్ష్మీనరసింహయాదవ్, విశ్రాంత ఉద్యోగులు శివలింగప్ప, చిక్కప్పయ్య, తదితరులు హాజరవుతారన్నారు. కావునా పెద్దఎత్తున ఈ కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

04ATP30_04ATP30.qxd 30-08-2024 PM 10:47 Page 1



# పరిటాల రవీంద్ర జయంతి సందర్భంగా జన నీరాజనం

## - పరిటాల ఘాట్ వద్ద నివాలులు అర్పించిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ - కుటుంబ సభ్యులతోపాటు వేలాదిగా తరలివచ్చిన కార్యక్రమాలు, అభిమానులు - పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు, విరాళాలు

రామగిరి, ఆగస్టు 30 ప్రభాతవార్త

మాజీ మంత్రి, టిడిపి నేత పరిటాల రవీంద్ర జయంతి వేడుకలు అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. రామగిరి మండలం వెంకటా పురంలోని పరిటాల ఘాట్ వద్ద పెద్ద ఎత్తున జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా మాజీ మంత్రి, పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ తమ కుటుంబ సభ్యులతో కలిసి పరిటాల ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. అనంతరం వేలాదిగా తరలివచ్చిన అభిమానులు ఘా ట్ వద్ద నివాళులు అర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావడంతో వెంకటాపురంలో సందడి వాతా వరణం కనిపించింది. ఈ సందర్భంగా పరిటాల సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ.. రవి చనిపోయిన ఇన్నేళ్లు అయినా ప్రజలు మాత్రం ఆయన్ని గుండెల్లో పెట్టుకు న్నారన్నారు. ప్రతి జయంతి, వర్ధంతికి పెద్ద ఎత్తున తరలివచ్చిన తమ అభిమానాన్ని చాటుకుంటున్నారన్నారు. రవి ఆశయాలను శ్రీరామ్ కొనసాగిస్తారని సునీత అన్నారు. అలాగే రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలను సస్యశ్యామలం చేయడమే తమ లక్ష్యమని వారు తెలిపారు. రవి చేపట్టిన సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని శ్రీరామ్ స్పష్టం చేశారు.

**పరిటాల జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు విరాళాలు :** పరిటాల జయంతి సందర్భంగా అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు పెద్దఎ త్తున నిర్వహించారు. పరిటాల రవీంద్ర సోదరి ఉష, ఘాట్ వద్ద మిఠాయిలు పంపిణీ చేయగా, పరిటాల కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ తరపున సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. గంగంపల్లి రెసిడెన్షియల్ స్కూల్ సెంటర్ వద్ద గరుత్మంతుని విగ్రహం ప్రారంభించారు. ఎంజేపి రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినులకు 580 స్టెయిన్ లెస్ స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. మాజీ జడ్పీటిసి రామమూ ర్తినాయుడు 50వేల వ్యయంతో బీరువా, తాగునీటి ఫ్రీజ్ అందజేశారు. మాజీ ఎంపిపి రంగయ్య సొంత నిధులతో బీరువా, స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ చేశారు. వెంకటా పురంలోని ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులకు జూనియర్ పరిటాల రవీంద్ర, అమైరా రవీంద్ర చేతుల మీదుగా స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. అనంతపురం రూరల్ మండలం టిడిపి కన్వీనర్ జింకా సూర్య నారాయణ 50వేలు, మాజీ జడ్పీటిసి వేణుగోపాల్ 10వేలు, ముకుందనాయుడు 10వేలు, ధర్మవరం రాయపాటి శివ 5వేలు, గంటాపురం జగ్గు 10వేలు, పాపంపేట రత్నమోహన్ 15వేలు చొప్పున పాఠశాలకు విరాళాలు అందజేశారు. పాపిరెడ్డిపల్లి శంకర్ పెద్దస్టాన్‌లను పాఠశాలకు అందించారు.



పరిటాల ఘాట్ వద్ద నివాళులు అర్పిస్తున్న పరిటాల శ్రీరామ్ తదితరులు



విద్యార్థులకు స్టెయిన్‌లెస్ స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేస్తున్న దృశ్యం

# టిడిపి యాప్ ద్వారా పార్టీ బలోపేతానికి కృషి చేసిన కార్యకర్తల సేవలు అమోఘం

## - ఉత్తమ సేవలు అందించిన కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు - ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, అగస్టు 30 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ యాప్ ద్వారా పార్టీ బలోపేతం చేయడంతో పాటు వైఎస్‌అర్ కాంగ్రెస్ పార్టీ అనుచిత పాలనపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు విశేషంగా కృషి చేసిన ఉత్తమ కార్యకర్తలకు స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రశంసా పత్రాలు అందజేసారు. శుక్రవారం స్థానిక ప్రజావేదిక వద్ద ఉత్తమ సేవలు అందించిన 12 మంది కార్యకర్తలను దుశ్శాలువతో ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ నేడు ఎంతో శుభదినమని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతం చేయాల్సిన అవశ్యకత ఎంతో ఉందని, చెట్లుంటేనే మానవాళి మనుగడ సాధ్యమని, వ్యవసాయానికి అత్యంత ప్రధానమైన సాగునీరు అందించేందుకు వరుణదేవున్ని అకర్షించే శక్తి ప్రకృతిలోని వృక్ష్యాలకే ఉందని, అందువల్ల ప్రతి వ్యక్తి తనవంతుగా ఐదు మొక్కలను నాటి వాటిని సంరక్షి ంచాలని విజ్ఞప్తి చేసారు. కాగా తెలుగుదేశం పార్టీ యాప్ ద్వారా పార్టీ సిద్దాంతాలను, విధి విధానాలను, పార్టీ అధికారంలోకి రావాల్సిన అవశ్యకతను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతిపక్ష వైఎస్‌అర్ కాంగ్రెస్‌ని గద్దెదించడంలో విశేషంగా కృషి చేసిన కార్యకర్తల సేవలు అమోఘమని, వారికి ఎల్లవేళలా అండగా ఉండి పార్టీని కాపాడు కోవడంలో బాధ్యతగా వ్యవహరిస్తామని హర్షధ్వనాల మధ్య పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో సునీల్, నీలాస్వామి, విరుపాక్షి, రంగనాథ్, సురేష్;ప్ర సాద్, మంజునాథ్, గోవిందరాజు, శ్రీకాంత్, రాఘవేంద్ర తదితరులు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు.



టిడిపి కార్యకర్తలకు ప్రశంసా పత్రాలతో సన్మానిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు



ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.. వాటిని బాధ్యతగా పెంచాలి

## - రాప్తాడు ఎ మ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీ రామ పిలుపు - రామగిరి మండలంలోని ఎంజేపి పాఠశాల ఆవరణంలో వన మహోత్సవం

రామగిరి, ఆగస్టు 30 ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వాటిని బాధ్యతగా పెంచాలని మాజీ మంత్రి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ధర్మవరం, టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీ రామ్ పిలుపునిచ్చారు. రామగిరి మండలం ఎంజేపి బాలికల పాఠశాలలో డ్వామా, అటవీ శాఖల ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా వంటి కరువు ప్రాంతంలో ప్రతిప ఒక్కరు మొక్కలు నాటాలని పిలు పునిచ్చారు. మన ప్రాంతంలో అటవీ విస్తీర్ణం చాలా తక్కువగా ఉన్నందువలన వర్షాలు కూడా సరిగా కురవడం లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా మొక్కలు నాటాల్సిన అవసరం చాలా ఉందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. చాలా మంది మొక్కలు నాటడంతో తమ పని అయిపోయిందని భావిస్తారని కానీ మొక్కలు నాటడంతోపాటు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా తీసుకోవాలన్నారు.



చిన్నారితో కలిసి మొక్కను నాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

# శాంతి భద్రతల విషయంలో రాజీపడకండి

## - నిత్యం అప్రమత్తంగా ఉండండి - జిల్లా ఎస్పీ పి.జగదీష్

అనంతపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త ప్రతినిధి

సమస్యాత్మక గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా గట్టిగా చేయాలని, శాంతి భద్రతల విషయంలో రాజీపడకుండాచర్యలు చేపట్టాలని జిల్లాఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. జిల్లాలోని అనంతపురం రూరల్ సబ్ డివిజన్ పోలీసు కార్యాలయం, రాప్తాడు ఇటుకలపల్లి, బుక్కరాయసముద్రం పోలీస్‌స్టేషన్‌లను శుక్రవారం జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌ల పరిసరాలను సందర్శించి పోలీస్‌స్టేషన్‌ల నిర్వహణ, రికార్డుల నిర్వహణపై లోతుగా పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్, లాకర్ గదులను పరిశీలించారు. ఈ మూడు పోలీస్‌స్టేషన్‌ల పరిధిలోని ఫ్యాక్షన్ ప్రభావిత/ సమస్యాత్మక గ్రామాలలోని తాజా పరిస్థితులపై ఆరా తీశారు. గ్రామాలలో అశాంతి, అలజడులు, సమస్యలకు కారణమయ్యే వారిపై నిరంతర నిఘా వేయాలన్నారు. గట్టిగా పని చేయాలన్నారు. జిల్లా ఎస్పీ ఆక స్మిక తనిఖీలలో అనం తపురం రూరల్ డిఎస్పీ ్ర బివి. శివారెడ్డి, రాప్తాడు ఇటుకలపల్లి, బుక్కరాయ సముద్రం సిఐలు వెంకట శ్రీహర్ష, హేమంత్‌కుమార్, శ్రీధర్, ఎస్సై విజయ్ కుమార్, తదిత రులు పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్పీ పి.జగదీష్

# పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

బుక్కరాయసముద్రం ఆగస్టు 30 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రోటరీపురం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం అనంతపురంజిల్లా కలెక్టర్ వినోదుకుమార్ తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేయడం జరిగింది. సాధారణ మనిషిగా విద్యార్థులతోపాటి నేలపైనే కూర్చొని పేపర్ ప్లేట్లో భోజనం పెట్టుంచుకొని తిన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ తేజోత్స్న, ఇతర అదికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలసి భోజనం చేస్తున్న జిల్లా కలెక్టర్

# జిల్లా పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి ఎస్పీ గ్రీవెన్స్ నిర్వహణ

అనంతపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా పోలీసు సిబ్బంది సమస్యలను పరిష్కరించడానికి శుక్రవారం జిల్లా ఎస్పీ పి.జగదీష్ గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా 25 మంది పోలీసు సిబ్బంది నుంచి పిటీషన్లు స్వీకరణ, సర్వీస్ రూల్స్ ప్రకారం పరిష్కారం చూపాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. బదిలీలు, సస్పెన్షన్ రీఓక్, ఇతర సమస్యలపై సిబ్బంది పిటీషన్లు అందజేశారు. సర్వీస్ రూల్స్ ప్రకారం పరిష్కారం చూపాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, జిల్లా పోలీసు కార్యాల యం ఏఓ శంకర్, బి.సూపరింటెండెంట్ ప్రసాద్, ఎస్పీ సిసి ఆంజినే య ప్రసాద్, జిల్లా పోలీసు అధి కారుల సంఘం అడహక్ కమి టీ సభ్యులు సాకే త్రి లో క్నాథ్, సుధాకర్‌రెడ్డి, శ్రీ నివాసుల నాయుడు, లక్ష్మినారాయణ, ఆనం ద్, తదితరులు పాల్గొన్నారు.



సమస్యలను వింటున్న ఎస్పీ పి.జగదీష్

# ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 'ఏ గ్రేడ్' గుర్తింపు

## -విలేఖరుల సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ -విద్యా ప్రమాణాల మెరుగు, అభివృద్ధి దోహదపడుతుందని సంతోషం

ఉరవకొండ, ఆగస్టు 30 ప్రభాతవార్త

ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నాక్ పీర్ (నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్) పీర్ కమిటీ ఏ గ్రేడ్ (సీజీపీఏ:3.17) గుర్తింపు ప్రకటించదని కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ తెలిపారు. పట్టణంలోని కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈనెల 19, 20 తేదీల్లో రెండు రోజులు నాక్ తిసభ్య కమిటీ నాక్ ఛైర్మెన్ ప్రొఫెసర్ శంకర్ ఈశ్వర్ పాటిల్ (మహారాష్ట్రలోని పూనేలోని సావిత్రిభాపూలే యూనివర్సిటీ), మెంబర్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ నిరంజన్‌రాయ్ (అస్సాం యూనివర్సిటీ), మెంబర్ ప్రొఫెసర్ శభాష్టియన్ (మణిపూర్‌లోని డాన్ భాస్కో కళాశాల) కళాశాలలో పర్యటించిందన్నారు. ఈ క్రమంలోనే ఇక్కడ అమలు జరుగుతున్న విద్యా విధానం, సౌకర్యాలు, ఇతరత్రా అంశాలను క్షుణంగా పరిశీలించిన కమిటీ ఈ మేరకు కళాశాలకు ఏ గ్రేడ్ గుర్తింపును ప్రకటించిందన్నారు. కళాశాలకు ఏ గ్రేడ్ లభించడంవల్ల భవిష్యత్తులో అటానమస్ హోదా స్వయం ప్రతిపత్తి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఏ గ్రేడ్ గుర్తింపు ద్వారా కేంద్ర ప్రభుత్వం, జాతీయ విద్యా మండలి నిధులు సమకూరి కళాశాలలో సౌకర్యాలు మరింత మెరుగుపడి అభివృద్ధి చెందడానికి మార్గం సుగుమం అయిందన్నారు. 2016లో నాక్ కమిటీ కళాశాల సందర్శన అనంతరం కళాశాలకు బి గ్రేడ్ (సీజీపీఏ 2.02) గుర్తింపు ఇచ్చిందన్నారు. రాష్ట్రంలోని ఏ గ్రేడ్ సాధించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఉరవకొండ డిగ్రీ కళాశాల 5వ స్థానంలో నిలిచిందన్నారు. ఇప్పటికే జిల్లాలో అనంతపురం ఆర్ట్స్ కళాశాల (సీజీపీఏ–3.09), కె.ఎస్.ఎన్ మహిళా కళాశాల (సీజీపీఏ: 3.15), గుంతకల్లు ఎస్.కె.పి కళాశాల (సీజీపీఏ: 3.12) ఏ గ్రేడ్ గుర్తింపు పొందాయన్నారు. కళాశాలకు ఏ గ్రేడ్ గుర్తింపు రావడం ఎంతో ఆనందదాయకమని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి.ఎన్.మస్తానప్ప ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.





కళాశాలకు ఏ గ్రేడ్ లభించిందని ఉత్తర్వులను చూపుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ, ఇతర అధ్యాపకులు

# విద్యార్థి దశ నుండే మనిషికి చెట్టుకు ఉన్న సంధాలను తెలియజేయాలి

## మొక్క పెంపకాన్ని ఓ బాధ్యతలా చేపట్టాలి మనిషికి మొక్కకు ఉన్న సంబంధాలను తెలుసుకోవాలి... ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, ఆగస్టు 30 ప్రభాతవార్త:

ఉపాధ్యాయులు తమ తమ విద్యార్థులకు విద్యార్థి దశ నుండే మనిషికి చెట్టుకు ఉన్న సంధాలను తెలియజేయాలని, వనాలకు మనుషులకు ఉన్న అనుబంధాన్ని సామాజిక బాధ్యతతో బోధించాలని స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ సమీపంలోని బిటిపి లేఅవుట్‌లో వనమహోత్సవ కారక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరాలు తీరడానికి ప్రకృతి తన ధర్మాలను పాటి స్తోందని, ప్రకృతిని కాదుకుంటేనే మనల్ని మనం రక్షించుకోగలమన్నారు. మొక్కలు నాటడమనేది ఓ పవిత్రమైన జ్ఞాపకమని, కొంతమంది వ్యక్తులు మొక్కలను నాటేదానిని వ్యసనంగా మార్చుకొని అద్భుతమైన ఫలితాలను సాధించన వ్యక్తులు మన మధ్యనే ఉన్నారన్నారు. నేటి తరం యువతులు, యువకులు ఈ మొక్కలు నాటడానికి పెద్దగా ముందుకు రావడం లేదన్నారు. చెట్టు దైవంతో సమానమని, చెట్టు పెరిగే కొద్ది వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుందని, రోగాలను రాకుండా మనుషులను కాపాడుతాయన్నారు. వర్షాలు రావడానికి చెట్లు దోహదం చేస్తాయని, మనిషికి చెట్టుకు ఉన్న విడదీయరాని బంధాన్ని మరింత భలోపేతం చేసే దిశగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెద్ద ఎత్తున మొక్కల పెంపకాన్ని చేపడుతోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి, పర్యావణ అటవిశాఖ మంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ 50శాతం పచ్చదనాన్ని పెంచాలని నిబద్దతతో పనిచేస్తున్నారన్నారు. మొక్కలు పెంచే పనిని పిలల్లకు నేర్పించాలని, వారిలలో నైతిక విలువలు పెరగడానికి మొక్కల పెంపకం ఎంతో దోహదపడుతుందని, మొక్కల పెంపకాన్ని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించి పాలు పంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశా రు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డి, మండల కన్వీనర్ ఎంఆర్ ఎఫ్ హనుమంతు, కౌన్సిలర్ ప్రశాంతి, మాజీ కౌన్సిలర్లు బండి భారతి, సంపత్ కు మారీ, మాజీ మార్కెట్ యా ర్డు వైస్ ఛైర్మెన్ బంగి శంకర్, తెదేపా నాయకులు పురుషోత్తం, వెంకటేశులు, ఆటవిశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మొక్కలను నాటుతున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

# ఇళ్ల స్థలాలకు పట్టాలు మంజూరు చేయాలని మంత్రిని కోరిన సిపిఐ నాయకులు

కదిరి, ఆగస్టు 30 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లాలోని వివిధ గ్రామాల్లో నివశిస్తున్న నిరుపేదలకు ఇళ్ల స్థలాలకు పట్టాలు మంజూరుచేయాలని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రకాష్‌కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయాదవ్‌లు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను సిపిఐ జిల్లా కార్యదర్శి వేమ యాదవ్ తెలిపిన మేరకు కదిరి మున్సిపాలిటీలోని సర్వే నెంబర్ 83/1లో ప్రభుత్వ భూమిలో సుమారు 200 మంది గుడిసెలు వేసుకుని నివాసం చేసుకుంటున్నారన్నారు. అలాగే తనకల్లు మండలంలోని బొంతలపల్లి సర్వే నెంబర్ 183లో నిరుపేదలు గుడిసెలు వేసుకున్నారని, ఓడి చెరువు మండలం ఇనగలూరు గ్రామ పంచాయితీ 383/3, హిందూపురంపట్టణంలోని సర్వే నెంబర్ 404–1లో, సోమందేపల్లి మండలంలోని పందిపర్తిలో సర్వే నెంబర్ 384, 340లో, చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దెల సర్వే నెంబర్ 2024–1, 633–1లో పేదలు కొన్ని సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారని వీరందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. సిపిఐ నాయకుల సమస్యపై మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వేమ యాదవ్ తెలిపారు.



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, నాయకులు

# వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటిన డిఎం అండ్ హెచ్‌ఓ ఈబి దేవి

అనంతపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త ప్రతినిధి

హరిత ఆంధ్రప్రదేశ్–వనం మనం మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆవరణంలో ప్లాంటేషన్ ప్రోగ్రాం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబి దేవి, ఇతర అధికారులతో పాటు కార్యాలయ సిబ్బందితో మొక్కలు నాటించారు.

ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్‌ఓ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని ఆ మొక్క సంరక్షణ కూడా స్వీకరించి మహా వృక్షాలు కావడానికి బాధ్యత తీసుకోవాలని తద్వారా హరిత అనంత, హరిత ఆంధ్రప్రదేశ్ కావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణంలో మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుజాత, డా.అనుపమ, కార్యాలయ పరిపాలన అధికారి గిరిజా మనోహర్‌రావు, డెమో త్యాగరాజు, ఆరోగ్య బోధన అధికారి గంగాధర్, ఆఫీస్ సూపరింటెండెంట్ విజయభాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు, సురేష్‌కుమార్, పవన్, కమలాకర్‌రాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న డిఎం అండ్ హెచ్‌ఓ ఈబి దేవి

# ప్రభోద సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఆగస్టు 30 ప్రభాతవార్త

ఈ జగత్తులో సర్వం శ్రీకృష్ణ మయమని, ఈ జగత్తును ముందుకు నడిపేది ప్రపంచాన్ని కూడా నడిపేది అంతయూ శ్రీకృష్ణ శక్తి అని ప్రభోద సేవాసమితి అనంతపురం శాఖ అధ్యక్షులు మల్లికార్జున, కార్యనిర్వాహక అధ్యక్షులు లబ్బె రాఘవ, సుంకిరెడ్డిలు తెలిపారు. శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఐదవ రోజులో భాగంగా చివరి రోజు అనంతపురం నగరంలోని వీధుల్లో శ్రీకృష్ణ భగవానుని ప్రతిమను ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం నగర రెండవ పట్టణ ఎస్ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణునికి పూజలు నిర్వహించి ర్యాలీని ప్రారంభించారు. అజ్ఞానాన్ని పారద్రోలి జ్ఞానాన్ని అందించేది కేవలం శ్రీకృష్ణ పరమాత్మ మాత్రమే అన్నారు. నిత్యం, సత్యం, మోక్షం అన్నీ శ్రీకృష్ణుడే అన్నారు. భగవద్గీత శ్లోకాల గురించి సుబ్రమణ్యం, నవీన్, గురుస్వామి, సత్యానంద, భార్గవ్, తదితరులు వివరించారు. పిల్లలు రాధాకృష్ణుని వేషధారణలో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో సుంకిరెడ్డి, గోపాల్‌రాజు, నాగేంద్ర, ఇందిరా, రాధికా, లీలావతి, కృష్ణవేణి, సుధా, వెంకటరాముడు, తదితరులు పాల్గొన్నారు.



శ్రీకృష్ణుని విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం